RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 316 పేజీలు - 08 బుధవారం 08 అక్టోబర్ 2025

## నవీన్ యాదవ్ వైపే మొగ్గు

- అధిష్టానానికి పేరు సిఫార్సు

- పోటీ నుంచి తప్పుకున్న బొంతు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ శ్రేణుల తో మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్ యాదవ్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని బొంతు రామ్మోహన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాను పనిచేస్తానని బొంతు రామ్మోహన్ ప్రకటించారు. మరో వైపు.. జూమ్ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీలు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చేసిన సర్వే రిపోర్టులు , అభ్యర్థుల సామాజిక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే, రెండు పేర్లతో ఏఐసీసీకి సిఫారసు చేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.

# బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

## మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

### అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణులతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.



ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని మిగతా2లో...

# పత్తి రైతులకు అండగా ఉంటాం

- సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి
- కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 7:** పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి మిగతా2లో...

## రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

- తెలుగు రాష్ట్రాల్లో ఐటి సోదాలు




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300 కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాలో మిగతా2లో...

# పొన్నం, అడ్లూరి మధ్య వ్యవహారం

### పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం

### సమన్వయంతో కలసి ముందుకు వెళ్లాలన్న పిసిసి చీఫ్

### కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవంగా ఉంటుందన్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉన్నావంటే ఈ విషయం మిగతా2లో...



## నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

### 9న ఛలో బస్ భవన్‌కు బిఆర్ఎస్ పిలుపు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్కి పిలుపునిచ్చింది. ఛార్జీల పెంపు పేదలపై భారం పడుతందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఛలో బస్ భవన్ ధర్నాలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో సహా.. మిగతా2లో...

# స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

- పార్టీకి గుర్తు కేటయించాలని హైకోర్టులో పిటిషన్
- తగు చర్యలు తీసుకోవాలసి ఇసిని ఆదేశించిన హైకోర్టు




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, మిగతా2లో...




## హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

- స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబరు7:** తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై అడ్డంకులు తొలిగాయి. దీనిపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా.. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ మిగతా2లో...

# ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం మరమ్మత్తులు

- తుమ్మడిహట్టిపై రెండు ప్రత్యామ్నాయాలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం అని అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడి హట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి‘ అని ఉత్తమ్ అన్నారు.

# బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరపున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వి, సిద్దార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింఘ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

# రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

# నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నందినగర్ నుంచి కేటీఆర్.. మెహిదీపట్నం నుంచి హరీశ్‌రావు బస్సులో ప్రయాణం చేసి బస్ భవన్‌కి చేరుకుంటారని చెప్పుకొచ్చారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్. గౌలిగూడ బస్ డిపోను రూ.400కోట్లకు ప్రైవేట్ వాళ్లకి ఇచ్చారని ఆరోపించారు. మియాపూర్, ఉప్పల్‌తో సహా.. వివిధ డిపోలను ప్రైవేటీకరణ చేయబోతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి కార్మికులను ముంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ఆర్టీసీ డ్రైవర్లతోనే ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు నడపడానికి ఆర్టీసీ ఉద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు.అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

# హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

(మొదటి పేజీ తరువాయి)

జోయమాల్య బాగ్చిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం.. స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలన్నీ.. రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.

# కొమురం భీమ్ ఆశయ సాధనకు కృషి

- ఆదివాసీల అభివృద్ధితోనే ఇది సాధ్యం
- వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రి సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహనీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు. రాజ్యాంగంలో ఈశాన్య రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు.

# పత్తి రైతులకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి.రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎలాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

# పొన్నం,అడ్లూరి మధ్య వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్– అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్ పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరినీ ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. అయితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం అని అన్నారు.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుదాం

- ప్రజలకు మంత్రి తుమ్మల సూచన



**తొలి అక్షరం/ఖమ్మం,అక్టోబర్7:** ఖమ్మం నగరాన్ని అందంగా తీర్చి దిదద్దడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణం గతంలో చిన్న పంచాయతీగా ఉండేది, కేవలం 4 వేల జనాభా మాత్రమే ఉండేవాళ్లు అన్నారు. ఇక, మీ డివిజన్లను మీరే పరిశుభ్రంగా ఉంచుకోవాలి, డివిజన్ కు కావలసిన మౌలిక సదుపాయాలు కమిషనర్ అభిషేక్ అగస్త్యను సంప్రదించండి అని సూచించారు. మన కార్పొరేషన్ ను చూసి ఇతర ప్రాంతాలు నేర్చుకునేలా ఉండాలి అన్నారు. నగరం ప్రశాంతమైన వాతావరణం ఉండాలి, కక్ష్యలకు, కార్పణ్యాలకు దూరంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. అయితే, ఉన్నత మైన చదువులు చదివితే ఆ కుటుంబం పేదరికాన్ని వీడుతుంది అని మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. నగర వాసులకు హైదరాబాద్, అమెరికా కంటే మంచి చదువు ఖమ్మం నగరానికి వస్తుంది అని భరోసా ఇచ్చారు. పోలీసులకు సూచించా పార్టీల పరంగా పోలీసులు ఎవరి పైనా కేసులు పెట్టొద్దని.. అలాగే, రోడ్ల వెడల్పు కోసం నాయకుల ఇండ్ల అయినా కొంత తీసుకోక తప్పదు అన్నారు. బైపాస్ రోడ్డు వేసినప్పుడు నన్ను తిట్టుకున్నారు, ఇప్పుడు బైపాస్ రోడ్డు కూడా జామ్ అవుతుంది.. ఇంకా రెండు మూడు వందల కోట్ల రూపాయలు సీఎం రేవంత్ రెడ్డినీ అడిగి తీసుకుని వస్తాను.. గుడిసెల్లో బ్రతికే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. పేదలకు మంచి చేసే విధంగా రాజకీయం ఉండాలి, ఇబ్బంది పెట్టే విధంగా ఉండకూడదని తుమ్మల వెల్లడించారు.

# ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

- ప్రజలపై భారం మోపడమేనన్న కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** తెలంగాణలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ప్రభుత్వం చార్జీలు పెంచడం అన్యాయం అని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, కానీ అదే సమయంలో పురుషులు, విద్యార్థులపై అదనపు భారాన్ని మోపుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఇంట్లో ఒక మహిళ ఉచితంగా ప్రయాణం చేస్తే, కుటుంబంలోని మిగిలిన సభ్యులందరికీ రెండింతలు చార్జీలు కట్టాల్సి వస్తోంది. దీంతో ఒక కుటుంబానికి నెలకు కనీసం ఇరవై రూపాయల వరకు అదనపు భారం పడుతోంది. ఈ విషయం ఇప్పుడు ప్రతి తెలంగాణ కుటుంబానికీ అర్థమైందని ఆయన అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పథకం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించినట్టు ప్రభుత్వం చెబుతుందేమో కానీ, వాస్తవానికి ఇది ఆర్థిక సమతుల్యతను దెబ్బతీసే నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఇప్పటికే ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో ఈ విధంగా వసూళ్లను పెంచడం ప్రజలపై నేరుగా భారం మోపడం అవుతుందని ఆయన అన్నారు. ఆర్టీసీని బలోపేతం చేయాలనే ఉద్దేశం ఉన్నా, అది ప్రజల వెన్నుపైన భారం మోపడం ద్వారా సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తన ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రయాణికులను బలితీసుకుంటోందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం మానేసి, ప్రచారపరమైన పథకాల పేరుతో బడ్జెట్ నష్టాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజలతో మోసం చేయడమేనని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, చార్జీల పెంపును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవన వ్యయాలు ఇప్పటికే పెరిగిపోయాయని, ఇలాంటి చర్యలు సాధారణ కుటుంబాలపై మరింత భారం మోపుతాయని వారు పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలతో ఆర్టీసీ చార్జీల పెంపు అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చావిషయంగా మారింది.



# పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

- 12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 7:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి హేయమైన చర్య



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 7:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్యని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుద్దెల రామ్మూర్తి అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దుద్దెల రామ్మూర్తి, కే జి ఎఫ్ జిల్లా కార్యదర్శి హరినాయకులు మాట్లాడుతూ భారత దేశ అత్యున్నత న్యాస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై మత ఉగ్రవాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన బూటు విసిరి దాడికి పాల్పటాన్ని కెవిపిఎస్, తెలంగాణ గిరిజన సంఘం, ఎల్ హెచ్ పి ఎస్, జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. మాట్లాడుతూ ఈ దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఈ ఘటన దేశం యావత్తు ఉలికి పాటుకు గురిచేసిందన్నారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదు.మనువాద ఆర్ఎస్ఎస్ ముసుగులో పథకం ప్రకారం గవాయ్ ని హత్యచేయాలనే కుట్రతోనే చేసిన దాడిగా చూడాలన్నారు. సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజుగా అభివర్ణించారు.న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు రాజ్యాంగానికి లోబడి కాకుండామతం,దేవుళ్ళు,సనాతన ధర్మానికి లోబడి ఉండాలని ఆర్ ఎస్ ఎస్, బీజేపీ లు విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సే ను పూజించాలని చెప్పే భావజాల వ్యాప్తి వలన మత ఉగ్రవాదులు పెరిగి దాడులకు పూనుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్యవాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్, టీజీఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, బానోత్ వెంకన్న నాయక్, మందుల మహేందర్, గద్దపాటి సంతోష్, చేపూరి గణేష్, పులిపాక నాగరాజు, గుర్రం షరీఫ్, కూరెల్లి సురేష్, గుగులోతు సరోజ, మూడు రవి, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే సిపిఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు.మంగళవారం రోజున ఆత్మకూరు(ఎం)మండలం సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం వంటి పెంటి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండి అనేక పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ కూడా కమ్యూనిస్టు పార్టీల పోరాట ఫలితంగానే వచ్చినాయి అని అనేక హక్కులు చట్టాలు సాధించుకోవడం జరిగిందని నేటి ప్రభుత్వాలు వాటి అమలను సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతూ సమస్యల వలయంలోకి నెట్టడం జరుగుతుందని స్థానికంగా గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని పెన్షన్లు లేక రైతుబంధు అమలుగాక రుణమాఫీ అమలు కాకుండా సమస్యలు ఎదుర్కొట్టిన ప్రజలను ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు సిపిఎం పార్టీ నిర్వహించడం జరుగుతుఉందని పోరాట ఫలితంగా అనేక గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అయ్యాయని స్థానికంగా జరుగుతున్న సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి వార్డ్ మెంబర్ల ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేని పార్టీలను ఎండగట్టాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల బిక్షం,గుణమైన స్వామి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, నాయిని కృష్ణారెడ్డి,నాయిని రామ్ రెడ్డి,చెరుకు మల్లేశం,మల్లెల శ్రీశైలం,తుమ్మలగూడెం యాదయ్య,భాషా బోయిన రాములు,కందడి వెంకటరెడ్డి, పొనగాని బిక్షపతి,రేసు యాదిరెడ్డి,ఏ నాగయ్య,ఎరుకల పాపయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేసిన వ్యక్తి అరెస్ట్: టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 6:** మోసానికి పాల్పడ్డా వ్యక్తిని అరెస్టు చేసినట్లు పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి వివరాలు తెలియజేస్తూ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ వద్దకు నిందితుడైన బానోత్ కళ్యాణ్ అనే వ్యక్తి వచ్చి తనయొక్క బంగారం వేరే బ్యాంక్ లో తాకట్టులో ఉంది, అక్కడ అధిక వడ్డీ కడుతున్నాను, ఆ బంగారాన్ని విడిపించి మీ బ్యాంకుకు మార్టిగేజ్ చేసుకోవాలని తెలుపగా, నిందితుని మాటలు నమ్మి బ్రాంచ్ మేనేజర్ మార్టిగేజ్ కు కావలసిన మొత్తం రూ.. 6,22,000/- నిందితుని అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేసినట్లు తెలిపారు. అట్టి డబ్బు ద్వారా నిందితుడు బంగారం విడిపించకుండా తన స్వంత అవసరాలకు వాడుకుని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ వారిని మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న బానోత్ కళ్యాణ్ అనే నిందితున్ని మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్సై మౌనిక, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీనే

- మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్



**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఇస్తే టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని డోకా మాటలు చెప్పింది కేసీఆర్, తెలంగాణలో తొలి ముఖ్యమంత్రి దళితుడే అని చెప్పి డోకా చేసింది కేసీఆర్, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని డోకా చేసింది టిఆర్ఎస్ పార్టీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తానని డోకా చేసింది టిఆర్ఎస్ పార్టీ, తెలంగాణలో ఒక్క డీఎస్సీ వేయకుండా నిరుద్యోగులను డోఖ చేశారు. 10సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేకుండా డోకా చేసింది కెసిఆర్, తెలంగాణ ఇస్తే ఇలాంటి అధికార అనుభవించకుండా చేసింది. రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటా అని చెప్పి డోకా చేసింది కేసీఆర్, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల చేసిన ఘనత మీది కెసిఆర్, అమరుల కుటుంబాలను ఉద్యమ కళాకారులను డోకా చేసింది మీరు అని మండిపడ్డారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసింది మీరు, బీసీ రిజర్వేషన్లను 34% నుండి 23% దానికి పడగొట్టింది మీరు,ధరణి పేరుతో రైతులను ఇబ్బంది పెట్టి భూములను ఆక్రమణకు గురి చేశారు. యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని డోకా చేసిన మీరు కాంగ్రెస్ పార్టీ గురించి తప్పుగా మాట్లాడడం కరెక్ట్ కాదని, రాబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రజలు బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా రేపాక రాజేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గణపురం మండలంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరంతో చిన్నారి మృతి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది




**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన గాండ్ల అనిల్ కుమార్ కూతురు గాండ్ల.సహస్ర(జాను)(09) గత నాలుగు రోజులుగా డెంగ్యూ జ్వరంతో ఇబ్బంది పడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సాయంత్రం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహస్ర భౌతిక గాయానికి పూలమాలలు వేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని మనో ధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘాని సూరయ్య,మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వరరావు, ఉప సర్పంచ్ రజిత- కుమార్ కుమారస్వామి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పనకబండలో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పనకబండ గ్రామం బూత్ నెంబర్ 21 స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో బీజేపీ మోత్కూరు మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం మాట్లాడుతూ రాబోయే స్థానిక జడ్పీటీసీ, ఎంపిటిసి,సర్పంచ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ కేంద్రం నుండి వస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి అవి గ్రామంలో శానిటేషన్,డంపింగ్ యార్డ్, వీధిలైట్లు,సీసీ రోడ్లు,వివిధ మౌలిక సదుపాయాలు కేంద్రం ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా డైరెక్ట్ గా కేంద్ర ప్రభుత్వ నిధులు గ్రామపంచాయతీకి పంపిస్తుందని ప్రజలకు వివరిస్తూ అలా చెప్పుకుంటూ పోతే మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నారు. ప్రజలు ఈసారి బిజెపికి ఓటు వేసి బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతామని ప్రజలకు మేలు జరిగే పనులు చేస్తామని తెలుపుతూ మండల ప్రధాన కార్యదర్శి పైళ్ల సతీష్,కార్యదర్శి బత్తిని సతీష్, పనకబండ బూత్ అధ్యక్షులు నల్లబోగుల వెంకటేష్,మండల మహిళా మోర్చా నాయకురాలు మార్గం సుజాత,వల్ల మాల అండాలు,బత్తిని హరికృష్ణ, వల్లమాల మహేందర్,బీసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపి కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి,కొమురం భీమ్ వర్ధంతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని మరియు కొమరం భీమ్ వర్ధంతిని పురస్కరించుకుని వారి వారి చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె.రాములు నాయక్ మరియు పర్యవేక్షకులు ఎ. లోకేశ్వర్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# బిజెపి పార్టీలో చేరిక



**తొలి అక్షరం/గణపురం:** జిల్లా పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి సమక్షంలో నగరంపల్లి గ్రామంకీ చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రె రవిని రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికంటి రవికిరణ్, దొంగల రాజేందర్, పెండ్యాల రాజు జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్రను కలిసిన గౌడ సంఘం నాయకులు




**తొలి అక్షరం/గణపురం:** గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతనంగా అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్తన్నని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఘనంగా సత్కరించారు.

# నూతన డిజిపి బి. శివధర్ రెడ్డికి సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన బి. శివధర్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర అధ్యక్షుడు పిసాటి జంగారెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకుగాను పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా డిజిపి బి. శివధర్ రెడ్డి తెలిపారు.

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో సామ పావని మంగళవారం రోజున అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఛఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ?5000/- రూపాయలను ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో నాయకులు సామ బుచ్చి రెడ్డి, ఎరుకల బాల నరసయ్య చిక్కిరి రవి,సంగపాక బాల నర్సయ్య, వారల మల్లా రెడ్డి,సామ కృష్ణ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి,సుడి నర్సిరెడ్డి,సామ శ్రీనివాస్ రెడ్డి, నరేష్,కల్వాల నరేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం కోమటికుంట తండా గ్రామ బిఆర్ఎస్ నాయకుడు మాడోత్తు శ్రీధర్ గృహప్రవేశంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పల్చం యాదయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్చం సత్యం తండ్రి యాదయ్య(75)మరణించారు.రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించి యాదయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు రామాలయ గుడి చైర్మన్ బొబ్బిల్లా మురళి, చెరుకు లింగస్వామి,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ని సన్మానించిన శ్రీ షిర్డీసాయిబాబా ఆలయ చైర్మన్ బోట్ల పరమేశ్వర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా టెంపుల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే తెరాస రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని గుడి చైర్మన్ బోట్ల పరమేశ్వర్ శాలువాతో సత్కరించారు.వారితోపాటు టిఆర్ఎస్ నాయకులు కొలుపుల హరినాథ్,మాదానీ ఫిలిప్,ఆడెపు బాలస్వామి,రచ్చ రాంనరసయ్య, బేతి రాములు,సారాబు సంతోష్ కుమార్,పంతం కృష్ణ,జింకల రామకృష్ణ,సిరిగిరి సాగర్, గోరేమియా మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రామాలయానికి నగదు అందజేత



**తొలి అక్షరం/గణపురం:** మడల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో రాబోయే కార్తీక మాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా సాయంగా గణపురం వాస్తవ్యులు కీర్తిశేషులు ముప్పిడి దశరథ రామ్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు లలిత సంతోష్ రెడ్డి దంపతులు, మనమరాలు స్పందిత రెడ్డి మనుమడు దశరథ రెడ్డి రూ. 20116ను మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేశారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, బూర రాజగోపాల్ గౌడ్, మాదాసు మొగిలి గౌడ్, మాదాసు అర్జున గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్ పాల్గొన్నారు.

# నవ భరత్ సాక్షరత కార్యక్రమంపై ఒక రోజు శిక్షణ




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** వయోజన విద్యపై విద్యాశాఖ మరియు జిల్లా గ్రామినాభివృద్ది సంస్థ అద్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు వివోఏలకు(V.O.A)కు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు (ఎం)నందు ఒక రోజు శిక్షణ కార్యక్రమమును ఆత్మకూరు(ఎం) మండల విద్యాదికారి కె.మహాదేవరెడ్డి ప్రారంబించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాదికారి మాట్లాడుతూ 15 సం.లు పైబడి పాఠశాలకు వెళ్ళని వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ (TOSS)ఓపెన్ స్కూల్ నందు విద్యను అభ్యసించాలి అని వయోజనులను అక్షరాస్యులుగా మార్చడం దిని యొక్క ముఖ్య ఉద్దేశమని ముఖ్యంగా మహిళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దితే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ యన్.స్వామి,పి.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు,వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరరావు మృతదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించిన నెక్కొండ మార్కెట్ చైర్మెన్ రావుల హరీష్ రెడ్డి

- నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 7:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం నర్సంపేట రోడ్ లో కొత్త పెల్లి రాజేశ్వరరావు గుండె పోటు తో మరణించ గా వారి పార్దివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన నెక్కొండ మార్కెట్ చైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణం అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, చల్లా శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి,దొడ్డ విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, రామాలయ కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, మండల ఉపద్యక్షుల సముద్రాల కనుకయ్య,మేరుగు విజయ్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కొంగర దినేష్,గంధం సుధాకర్, అలంకానిపేట కాంగ్రెస్ నాయకులు ఎడ్ల సురేందర్, తదితరులు మృతదేహాన్నీ సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కునుసోతు వెంకన్న మృతి పట్ల ప్రకట సానుభూతి ప్రకటించిన చిన్న కొర్పోల్, చెరువు ముందు తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కునుసోతు శ్రీనివాస్





**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని చిన్నకోర్పోల్ గ్రామపంచాయతీ పరిధిలోని, చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ లో విషాదం చోటుచేసుకుంది , పట్టుమని 40 సంవత్సరాల కూడా లేనటువంటి కునుసోతు వెంకన్న మరణించడంతో చెరువు ముందు తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కునుసోతు శ్రీనివాస్ మరియు మాజీ ఉపసర్పంచ్ భూక్య హరిలాల్ వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించడం జరిగింది. తమ ముగ్గురు పిల్లలు, ఇద్దరమ్మాయిలు ఒక అబ్బాయి పిల్లల విషయంలో కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి తప్పకుండా కుటుంబ సభ్యుల బాధ్యతలను నెరవేరుస్తామని బాధ్యత కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

## బండ్ల కృష్ణకి సన్మానం



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 7:** వెల్లంకి గ్రామానికి చెందిన బండ్ల కృష్ణ నిరుపేద కుటుంబం పుట్టి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని సమాజంలో నిలబడి సమాజానికి ఆదర్శంగా నిలిచాడని. జానపద గేయాలతో జనాన్ని ఉత్తేజ పరుస్తూ జానపదానికి ఉత్తేజం అందించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచాడని. చరిత్రలో కవిగా రచయితగా రానిచ్చి రాష్ట్రంలో గుర్తింపు పొందాడని. తెలంగాణ ఉద్యమంలో కూడా పాటలతో క్రియాశీలక పోషించాడు. సాంస్కృతిక కార్యక్రమాలతో సాగిన ప్రదర్శనలకు అప్పటి నల్లగొండ ఎస్పీ. కళా నైపుణ్యాన్ని సమాజానికి అవసరమని బండ్ల కృష్ణ ను హెూమ్ గార్డ్ గా ఎంపిక చేశాడు. అప్పటినుండి ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా మూఢనమ్మకాలపై సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను సైన్స్ వైపు నడిపిన వ్యక్తిగా రాష్ట్రంలో నలువైపులా పేరు పొందిన వ్యక్తి బండ్ల కృష్ణ నిలిచాడు. కరోనాకాలంలో కూడా తన వేషధారణతో పాటలతో తన ప్రాణానిని లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలకు ప్రాణం పోసిన సాంస్కృతిక కళా జాతర వ్యక్తిగా గుర్తింపు పొందాడు. కరోనా సమయంలో పాదయాత్రలతో తన లూనా పై జిల్లావ్యాప్తంగా తిరిగి చరిత్రలో నిలిచిన శక్తివంతమైన వ్యక్తిగా నిలిచాడని ఇప్పటికీ సమాజాన్ని చైతన్యం చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ హెడ్ కోటర్ లో హెూంగార్డుగా ఉద్యోగం చేస్తూ పోలీస్ శాఖకు గొప్ప గౌరవం తీసుకొచ్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు పోలీస్ శాఖ కూడా బండ్ల కృష్ణ సేవా కార్యక్రమాలకు ఎంతో ప్రశంసలు అందించింది అందుకుగాను ఢిల్లీ సాంస్కృతిక శాఖ వారు గౌరవ డాక్టరేట్ ప్రకటించి గౌరవం పెంచింది గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి ఆశీస్సులు అందుకున్న వ్యక్తిగా చరిత్రలో నిలిచిన బండ్ల కృష్ణకు డాక్టర్ ఎన్ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది తెలంగాణ ఉద్యమ నాయకులు కట్ట లింగస్వామి. దేశ బోయిన శ్రీధర్. కందాల శివశంకర్. బర్ల మహేష్. తదితరులు పాల్గొన్నారు

## సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి: ఎమ్మార్పియస్

- యాదగిరిగుట్ట(యాదాద్రి)పట్టణంలో ఎమ్మార్పియస్ నిరసన
- అడ్లూరిపై ఈగ వాలిన మాదిగలు సహించరు
- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట (యాదాద్రి)పట్టణంలో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక మీడియా సమావేశ కార్యక్రమంలో కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ నల్ల బ్యానర్ ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ లు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ ను అవమానించిన పొన్నం ప్రభాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మాదిగలు అందరు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు చెపట్టి పొన్నం ప్రభాకర్ కు మాదిగల ఉద్యమ రుచి చూపిస్తామని మంత్రి పదవి భర్తరఫ్ చేసేదాకా పోరాటం చేస్తామని అన్నారు.సాటి దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి పై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేస్తే పొన్నం ప్రభాకర్ పక్కనే కూర్చున్న దళిత వర్గానికి చెందిన మంత్రి వివేక్ పొన్నం వ్యాఖ్యలు ఖండించక పోవడం విడ్డూరమని దళిత మంత్రిగా మిమ్మల్ని చూసి దళితులు నివ్వేర పోతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో దళిత జాతీ ఆత్మగౌరవ పథాకగా సాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఈగ వాలిన దళిత జాతీ మాదిగలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ సమన్వయం చేశారు.నిరసనలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ,బొట్టు ప్రభాకర్ మాదిగ,పూలేపాక అంబేద్కర్ మాదిగ,నరేష్ మాదిగ,వెంకటేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రానికి చెందిన కొత్తపెల్లి రాజేశ్వరరావు కునివాళు లర్పించిన నెక్కొండ మండల పిఎసిఎస్ చైర్మన్ మారం రాము





**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 7:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన కొత్తపల్లి రాజేశ్వరరావు హార్ట్ ఎటాక్ తో మరణించగా వారి మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నెక్కొండ మండల పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొనిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, ఈదునూరి యాకయ్య, దేవనబోయిన వీరభద్రయ్య, కారింగుల సురేష్, దొనికెన సారంగపాణి, గుంటుక సోమయ్య, ఈదునూరి వెంకన్న, నంగునూరి శివయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలి: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 7:** పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.రాబోయే స్థానిక ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకమైనవి. ప్రతి గ్రామంలో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలి.ప్రజల్లోకి వెళ్లి పార్టీ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలి, అని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, పేదల సంక్షేమం – ఇవే కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతలు.ఈ ప్రభుత్వ అభివృద్ధి తీరును ప్రజలకు తెలియజేసి, పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడమే మనందరి లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మండల స్థాయి నాయకులతో ఎన్నికల వ్యూహాలపై చర్చించి, బూత్ స్థాయిలో పార్టీ బలపరచడం, ఓటర్ సంప్రదింపు కార్యక్రమాలు, ప్రచార పద్ధతులపై మార్గదర్శకాలు అందించారు.సమావేశంలో తొర్రూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువనాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రాబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో విజయం మనదే

- ఓటు అడిగే నైతిక విలువను కాంగ్రెస్ పార్టీ కోల్పోయింది
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బోగస్ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరు
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్





**తొలి అక్షరం/మరిపెడ అక్టోబర్ 7:** మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో ఓట్లు అడిగే అర్హత నైతిక విలువ కాంగ్రెస్ పార్టీకి లేదు అన్నారు ఓటు అడిగే హక్కు ఒక్క బిఆర్ఎస్, పార్టీకే ఉన్నది, అన్నారు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వార్డు మెంబర్లు, నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీదే గెలుపు అన్నారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసి గెలిచింది అన్నారు ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్పుతారు అన్నారు ఈ కార్యక్రమంలో రామడుగు అచ్చుత రావు మాజీ ODIMS చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ, గుగులోతు వెంకన్న సుదర్శన్ రెడ్డి రాంబాబు, రవీందర్ తాల్లపల్లి శ్రీనివాస్ గండి మహేష్ కాలు నాయక్ శాస్త్రి తాల్లపల్లి రఘు శ్రీను గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిదులు వివిధ గ్రామాల గ్రామపార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు

# కొందర్గు మండలంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

- మండల ప్రజలు,బోయ కులస్తులు వాల్మీకి ఆశయాలను కొనసాగిస్తాం





**తొలి అక్షరం/కొందర్గు,అక్టోబర్ 07:** రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి నేటి సమా జానికి ఆదర్శనీయుడని వాల్మీకిసంఘం, బోయ కులస్తులు అన్నారు. మంగళవారం వాల్మీకి జయంతిని పురస్కరించుకుని కొందర్గు మండలంలో బోయ కులస్తులు ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించి బస్ స్టాప్ ఆవరణంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బోయ ప్రశాంత్ మాట్లాడుతూ రామాయణ లోకానికి పరిచయం చేసిన అధికవి వాల్మీకి మహర్షి నేటి సమా జానికి ఆదర్శనీయుడు, వాల్మీకి మహర్షి ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ నడుచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయ పెద్దలు, బోయ శంకర్,జిబి కృష్ణ, బోయ ప్రశాంత్, బోయ మహేష్, బోయ వీరయ్య, బోయ శేఖర్, బోయ నర్సింలు, బోయ యాదయ్య, బోయ చందు, అంజయ్య, కృష్ణ, యువకులు బోయ పవన్, బోయ నరేష్, శ్రీహరి, విష్ణు, రాజేష్, శేఖర్, శ్రీకాంత్, శ్రీను,సతీష్ తదితరులు పాలొగొన్నారు.

# చిన్న నాగారంలో మాజీ ఉపసర్పంచ్ బైరు సోమయ్య 25వ వర్ధంతి ఘనంగా నిర్వహణ



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 7:** ఇనుగుర్తి మండలం చిన్న నాగారానికి సేవల త్యాగప్రతిమగా నిలిచిన మాజీ ఉపసర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరు సోమయ్య గారి 25వ వర్ధంతి కార్యక్రమం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. సోమయ్య గారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు హృదయపూర్వక నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గాయపు జైపాల్ రెడ్డి, సామాజిక కార్యకర్త పంజలా వాసుదేవ్, కాంగ్రెస్ నాయకులు కొయ్యడి యాకాంతం, బైరు అశోక్, తుమ్మనపల్లి సతీష్ మాట్లాడుతూ ు సోమయ్య గారు గ్రామ ప్రజల కోసం నిరంతరం శ్రమించి, అభివృద్ధి దిశగా మార్గదర్శకుడిగా నిలిచారని ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బైరు నర్సయ్య, మాజీ సర్పంచ్ బైరు చిన్న బాలయ్య, బైరు మల్లేశం, మాజీ వార్డు సభ్యుడు బైరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాన న్యాయమూర్తిపై మతోన్మాది దాడి హేయనీయం







**తొలి అక్షరం/తొర్రూర్ అక్టోబర్ 7:** నిన్న దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిలిరాకేష్ కిషోర్ అనే ఒక మతోన్మాద న్యాయవాది నిండు కోర్టులో బూటు విసరడం అత్యంత హేయనీయమైన, దారుణ సంఘటన అని దీనిని యావత్ భారత ప్రజలు ఖండించి రాజ్యాంగ విలువలను రక్షించుకోవాలని పిలుపునిస్తూ తొర్రూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ తమ విధులను బహిష్కరించి, కోర్టు నుండి టీచర్స్ కాలనీ వరకు మళ్ళీ కోర్టు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సదరు సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి - భారత రాజ్యాంగంపై దాడిగా తాము పరిగణిస్తున్నట్లు ఇందుకు కారకుడు ఆ ఒక్క వ్యక్తి మాత్రమే కాదని అతడి వెనకాలా మత ప్రేరేపిత, అసాంఘిక శక్తులు కూడా ఖచ్చితంగా ఉండి ఉంటాయని తాము భావిస్తున్నట్లు తెలుపుతూ, ఆ న్యాయవాది మీదనే కాకుండా వెనక ఉండి నడిపిస్తున్న వ్యక్తులందర్నీ గుర్తించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు ఎవరూ సాహసించకుండా చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆర్కే ఘనపురం, జనరల సెక్రటరీ అశోక్ మైలపాక, ట్రెసరర్ మాదగాని నాగరాజు, న్యాయవాదులు ప్రవీణ్ రాజు, రఘురాంరెడ్డి,బానోత్ లాలు,బండపల్లి వెంకన్న, మధుసూదన్ వల్లపు, భాస్కర్ జెల్ల, ఎల్లేష్ మిడతపల్లి,శ్రీధర్ పెరుమాండ్ల,వెంకటేశ్వర్లు బాసిపంగు, గౌస్ తలారి, దరావత్ నాగేష్, తాటికొండ కృపావతి, చంద్రయ్య బసనబోయిన, ప్రవీణ్ యాసారపు, సంతోష్ గూగులోత్, కుమార్ బొర్రా,గురువేణు, రమేష్ బంగారు,రాజు గంధం , క్లర్క్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ అభియాన్ పోషణ మాసం కార్యక్రమం



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 07:** షాద్ నగర్ పట్టణం లోని ఫరూక్ నగర్ లోని 13.వ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగ సూపర్ వేజర్ వెంకటమ్మ హాజరై ఆమె మాట్లాడుతు తల్లులకు పిల్లలకు బయట తిన్ను బండ్డారాలు తినిపియ్యకూడదని సూచనలు చేశారు మంచి పోషకాఆహారం తినిపించాలని తల్లులకు తెలియజేశారు. అలాగే ఈ కార్యమనికి హాజరైనా తల్లులచే అలాగే పిల్లలచే ప్రతీజ్ఞ చేయచడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఫరూక్ నగర్ చెందిన అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు పాల్గొన్న వారిలో కే. పుష్పలత. కే. వసంత డి. శోభారాణి నుశ్రత్ బేగం సి. కవిత రేణుక దేవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పారా మెడికల్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల




**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 07:** ములుగు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రిన్సిపల్ స్వర్ణకుమారి తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి గాను డీఎంఎల్టీ, డీఎంఎస్ఓటీటీ కోర్సుల్లో చేరవచ్చాన్నారు. ఈనెల 28 సాయంత్రం లోపు జిల్లా వైద్య కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ మర్యాదపూర్వకంగా కలసిన ఎస్.ఐ కరుణాకర్

- ఇనుగుర్తి పోలీస్ స్టేషన్‌కు నూతన ఉత్సాహం
- ప్రజా భద్రత, చట్ట పరిరక్షణలో అంకితభావం వ్యక్తం చేసిన అధికారి
- జిల్లా పోలీసు వ్యవస్థకు మరొక నిబద్ధతతో కూడిన నాయకత్వం




**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 7:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం సర్కిల్ పరిధిలో ఇటీవల ఏర్పాటు చేసిన ఇనుగుర్తి పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ కరుణాకర్ విధుల్లో చేరారు. విధుల్లో చేరిన అనంతరం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్‌ని మర్యాదపూర్వకంగా కలసి, తన బాధ్యతల ప్రారంభం సందర్భంగా మార్గదర్శకాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ కరుణాకర్ మాట్లాడుతూ ప్రజల భద్రత, న్యాయం, శాంతి స్థాపన నా ప్రాధాన్య ధ్యేయం. చట్టం ముందు అందరూ సమానమే. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు నిబద్ధతతో పనిచేస్తాను" అని తెలిపారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ అభివృద్ధి, ప్రజా సేవా బలోపేతం దిశగా కృషి చేయాలని సూచించారు. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎస్.ఐ కరుణాకర్ బాధ్యతలు స్వీకరించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నేతృత్వంలో ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ మరింత ప్రతిష్ఠత సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

# వెల్లంకి గ్రామ శాలివాహన సంఘం ఎన్నిక



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 7:** వెల్లంకి కుమ్మర సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్లంకి కుమ్మర గ్రామ కమిటీ అధ్యక్షులు పుసుకూరి శ్రీను అచ్చయ్య ప్రధాన కార్యదర్శి పుసుకూరి శ్రీను శంకరయ్య , గౌరవ అధ్యక్షుడు పుసుకూరి శంకరయ్య, గౌరవ సలహాదారుడు ముత్యాలు, కిష్టయ్య, ఉపాధ్యక్షుడు పుసుకూరి నాగరాజు, కోశాధికారి మాసంపల్లి వెంకటేష్ ,సహాయ కార్యదర్శి ఉట్కూరి శివాజీ,కార్యవర్గ సభ్యులు పుసుకూరి అంజయ్య, దొమ్మాటి బిక్షం, పుసుకూరి కృష మూర్తి, పుసుకూరి స్వామి , పుసుకూరి రాములు, చిటిమ్మల్ల రవి కుమార్, పుసుకూరి నరసింహ, పుసుకూరి రమేష్, పుసుకూరి యాదయ్య, పుసుకూరి శ్యామ్ సుందర్ ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు.

# ఇంటి తాళం పగలగొట్టి చోరి



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 07:** దంతాలపల్లి మండలం తూర్పు తండాలో మంగళవారం ఉదయం ఓ ఇంట్లో దొంగతనం జరిగింది బాధితుడు తూర్పు తండకు చెందిన గుగులోతు శివ అతను సోమవారం సాయంత్రం తన ఇంటికి తాళం వేసి అత్తగారి ఊరు మరిపెడ బంగ్లాకు వెళ్ళాడు తిరిగి మంగళవారం మధ్యాహ్నం వచ్చి చూసేసరికి తన ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉండటం గమనించారు ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువాలో ఉన్న నగదు 50వేల రూపాయలు కొన్ని వస్తువులు పోయినట్టు తెలిపారు

# నిషేధిత అక్రమ నల్ల బెల్లం విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

## - కేసు నమోదు చేసి రిమాండ్ తరలించిన మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 7:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం క్రాస్ రోడ్ వద్ద నిషేధిత అక్రమ నల్లబెల్లాన్ని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులని చకచక్యంగా పట్టుకొని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని విలేకరుల సమావేశంలో మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిపురం గ్రామానికి చెందిన షేక్ మదర్ అనే వ్యక్తిని ఎ1 గుర్తించాము అన్నారు అదే గ్రామానికి చెందిన సయ్యద్ అలీ అనే వ్యక్తిని ఎ2 గా చర్చి కేసు నమోదు చేశామన్నారు బెల్లం రవాణా చేస్తున్నటువంటి వెహికల్ నెంబర్ TS10UB3020 అని వెల్లడించారు ఈ జాగేరీ నీ తరలిస్తున్న వ్యక్తులను సెప్టెంబర్ 29వ తారీఖు నాడు పట్టుకోవడం జరిగింది అన్నారు వారిని 7/10/2025 వ తారీఖున రిమాండ్ కు పంపడం జరిగింది అన్నారు ఇలాంటి అక్రమ వ్యాపారాలని ఎవరు చేసినా ఉపేక్షించేది లేదు అటువంటి వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తాం అంటూ హెచ్చరించారు

# ఘనంగా కొమరం భీం వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 07:** మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డిప్యూటీ కలెక్టర్ కుశీల్ వంశీ (ట్రైనీ), డి పి ఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతకు 20% టికెట్లు కేటాయించాలి!

## డోర్నకల్ యువజన కాంగ్రెస్ తరఫున యువ నాయకత్వానికి పెద్దపీట

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులకు శాగంటి సందీప్ జాబితా సమర్పణ



**తొలి అక్షరం/డోర్నకల్ అక్టోబర్ 7:** స్థానిక సంస్థల ఎన్నికల దిశగా డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కీలక ముందడుగు వేసింది. యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో, డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శాగంటి సందీప్ నియోజకవర్గంలోని ప్రతిభావంతమైన యువ నాయకుల జాబితాను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివచరణ్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం 20 శాతం టికెట్లు యువతకు కేటాయించాలని కోరాం. పార్టీ భవిష్యత్తు యువతదే, వారికి అవకాశం ఇస్తేనే కాంగ్రెస్ బలోపేతమవుతుంది" అని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి కూడా యువజన శక్తిని ప్రోత్సహించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో డోర్నకల్ యువజన కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది.

# చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి హేయమైన చర్య

## బీసీ సేన షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జి కత్తి చంద్రశేఖరప్ప



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 07:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి హేయమైన చర్య అని బీసీ సేన షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జి కత్తి చంద్రశేఖరప్ప అన్నారు. రామకృష్ణ గవాయ్ పై దాడి జరగడం అంటే భారత రాజ్యాంగం పై దాడి జరిగినట్లే అన్నారు. మతోన్మాద గుండాలు కావాలనే చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడినట్లు తెలిపారు. దేశంలో ఎప్పుడు లేని విధంగా బిజెపి ప్రభుత్వం హాయాంలో ఇలాంటి దాడులు జరగడం విడ్డూరమన్నారు . బిజెపి రాజ్యాంగాన్ని నిర్వీ ర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి అన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు

## - గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జెట్ట రమేష్



**తొలి అక్షరం/నందిగామ, అక్టోబర్ 07:** నందిగామ మండలంలో ని మోత్కూల గూడ గ్రామపంచాయతీ చెందిన ఎత్తిన లచ్చయ్య మంగళవారం అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు జెట్ట రమేష్ వెంటనే స్పందించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మృతునడి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంత్యక్రియలకు నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయన్ని అందించారు. ఆయన వెంట గ్రామస్తులు వున్నారు.

# స్థానిక పోరులో డబ్బే ముఖ్యమా....?

## మండల కేంద్రంలో డబ్బులు ఉంటేనే సర్పంచ్?

## పదిమంది బరిలో ?

## పోటీలో నువ్వా నేనా?

**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 7:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడెప్పుడా అని రాష్ట్రమంతా ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి నోటిఫికేషన్ మరియు రిజర్వేషన్లను ప్రకటించడంతో ఉమ్మడి వరంగల్ లోని మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండల కేంద్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ 1956 నా ఏర్పర్చిన నాటి నుండి నేటి వరకు దాదాపుగా 66 సంవత్సరాలు, ఏడు దశాబ్దాలకు చేరుతున్న క్రమం లో ఆ గ్రామంలో మొట్టమొదటిసారిగా మేజర్ గ్రామపంచాయతీ మండల కేంద్రంగా ఉన్న నరసింహుల పేట గ్రామపంచాయతీకి సర్పంచ్ మరియు ఎంపీటీసీ ఎస్సి రిజర్వేషన్ రావడం వలన స్థానికంగా ఉన్న షెడ్యూల్ కులాలు ఎంతో సంతోషంతో ఇన్ని దశాబ్దాలలో వారి యొక్క జాతికి గుర్తింపు మండల కేంద్రంలోని ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు మరియు ముఖ్యంగా ఎంతోమంది చదువుకున్న ఉన్నత విద్యను అభ్యసించిన వారు కూడా ఈ యొక్క రిజర్వేషన్ రావడం వలన ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు ఇందులో భాగంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరియు ప్రతిపక్షాల్లో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ కి మద్దతు పలుకుతున్న చిన్నచితిక కార్యకర్తలు మరియు వారి యొక్క సామాజిక వర్గానికి మంచి జరగాలని ఉద్దేశంతో ఎన్నో సంవత్సరాలుగా అనేక సమస్యలపై పోరాడుతున్న యువత వారికి




వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి యొక్క జాతిని మరియు ఊరికి కూడా మంచి చేయాలని ఉద్దేశంతో యువత ముందుకు వచ్చే ప్రయత్నాలలో నిమగ్నమైన ఉండటం ప్రస్తుతం దేశ రాజకీయాలయితేనేమి రాష్ట్ర రాజకీయ రాజకీయాలు స్థానిక రాజకీయాలలో కూడా యువత ముందుండి తోటి ప్రజలకు సమాజానికి మంచి చేయటానికి ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయం అందుకు స్థానిక సమరపోరుకై వివిధ పార్టీల నాయకులను ఆశ్రయించగా పార్టీల వైఖరి ఎన్నడూ లేని విధంగా వింత పోకడలతో లక్షల రూపాయలు ఉంటేనే రండి అని అనడం తో ఒక్కసారిగా సర్పంచ్ మరియు ఎంపీటీసీ నామినేషన్ వేసి వారి యొక్క కులానికి ఊరికి మంచి చేద్దామనుకున్నా యువత అవాక్కయ్యారు అందుకు ఏమి చెయ్యాలి అనే విషయంపై ఆరా తీయగా మాకు అసలే అంతంత మాత్రంగా ఉన్న మా జీవితాలు ఉండి లేని ఆర్థిక పరిస్థితులలో జీవనాలు కొనసాగిస్తున్న అందులో కొంతమంది కుటుంబార్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నవారు ముందుకు వస్తున్నప్పటికీ స్థానిక సమర పోరులో ఎవరు గెలిచారు అనేది కాకుండా ఎవరు ఓడిపోయారు అని లెక్క కడితే వారి యొక్క ఆర్థిక పరిస్థితి వారి యొక్క పిల్లల పరిస్థితి అగమ్య గోచరంగా ఏర్పడే అవకాశాలు ఉన్నందున ఆ విషయంపై పార్టీల పెద్దల దగ్గరకు వెళ్లి స్థానిక యువత వారి యొక్క అభిప్రాయాలను వెల్లడించగా కేవలం డబ్బుకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడంపై నిరాశ చెందుతూ ఉన్నారు దాదాపుగా ఏడు దశాబ్దాల తర్వాత ఎస్సీ సామాజిక వర్గానికి స్థానిక సర్పంచ్ రిజర్వేషన్ రావడంపై సంతోషపడాలో లేదా సర్పంచ్ బరిలో నిలబడి లక్షల రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయాలపై వెనకకు తగ్గి మంచి చేయాలని యువత నిశ్శబ్దంగా ఉండాలో తెలవక సతమతమవుతూ ఉన్నారు ఈ గ్రామంలో ఎస్సీ సామాజికవర్గ యువత ముందుకు వచ్చి పార్టీలకు అతీతంగా రాజకీయ ఎత్తుగడలకు అతీతంగా స్థానిక ప్రజలందరికీ వారి యొక్క ఆశలు ఆశయాలు ఊరికి మంచి చేయాలని నిర్ణయాలను తెలియజెప్పాలని ఉద్దేశంతో స్వతంత్రంగా పైసా ఖర్చు పెట్టకుండా స్థానిక ప్రజలందరినీ మంచి కొరకే మేము సమరంలోకి వస్తున్నామని తెలియ చెప్పడానికి యువత ముందుకు వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సై అంటున్నారు. ఇలాంటి ఒక పరిస్థితులలో నరసింహుల పేట గ్రామ ఓటర్లు నిజాయితీగా ఉన్న యువతకు పట్టం కడతారా లేక అవకాశవాదాన్ని అందిపుచ్చుకొని లక్షల రూపాయలు ఖర్చు పెట్టె వారికే పట్టం కారంతరవేచి చూడాలి.

# పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

## • పొన్నం మౌనం వహిస్తే అణగారిన వర్గాల ఐక్యతకు భంగం కలుగుతుంది • సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ పైన జరిగిన దాడిని ఖండిస్తున్నాం • ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 07:** మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కళాశాల ముందు నిర్వహించిన మీట్లో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరు లక్ష్మణ్ ఉద్దేశించి దున్నపోతు అనే మాటను ఉపయోగించి మాట్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇలాంటి అహంపూరిత వ్యాఖ్యల వల్ల దళితులు,బలహీన వర్గాల మధ్య దూరం పెరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకొని జరిగిన తప్పును సరిదిద్దుకునే విధంగా వెంటనే పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని ఇప్పటికే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తప్పు జరిగింది వాస్తవమేనని అంగీకరించి పొన్నం చేత క్షమాపణ చెప్పించే విధంగా చూస్తామని తెలిపారని అన్నారు. పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యచరణను తీసుకోవలసి వస్తుందని అన్నారు. మాకు ఆత్మగౌరవమే ముఖ్యమని అన్నారు.ఆత్మగౌరవం విషయంలో రాజీ



పడే ప్రసక్తి ఉండదు అనే విషయం స్పష్టం చేశారు. కార్యక్రమం మైనార్టీ వర్గాలకు చెందినది ఆయినప్పటికీ ఆ శాఖ మంత్రిగా అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఉండగా వాటి మీద పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోక్యం ఎందుకు అలాగే కార్మిక శాఖ మంత్రిగాఉన్న వివేక్ జోక్యం ఎందుకు జరిగిందో ముఖ్యమంత్రి పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ శాఖలో వేరే మంత్రులు జోక్యం చేసుకుంటే పున్నం సహించగలుగుతాడా అలాగే కార్మిక శాఖలో వేరే మంత్రులు జోక్యం చేసుకుంటే వివేక వెంకట్ స్వామి సహించగలుగుతారా తెలుసుకోవాలని అన్నారు. లక్ష్మణ్ కుమార్ ని దూషిస్తున్న సమయంలో పక్కనే ఉన్న వివేక్ మౌనంగా ఉండడం ఆయన దుర్మార్గమైన మనస్తత్వానికి అద్దం పడుతుందని అన్నారు. నిజంగా వివేక్ లో దళిత సృహ ఉంటే సాటి దళిత మంత్రిని అలా అనకూడదని వెంటనే ఖండించాల్సిన అవసరం ఉండేది. కానీ వివేకలో అస్పృహ లేదని అర్థమైంది. వివేక్ వెంకటస్వామి మాదిగలను పోల్చుకోలేకపోతున్నాడని అన్నాడు.కాక జయంతి వేడుకల్లో అన్ని వర్గాలను ఆహ్వానించిన వివేక్ వెంకటస్వామి ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అయిన లక్ష్మణ్ కుమార్ ను ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. వివేక్ లో దళిత సుహ సోదర కనుమరుగైందని అన్నారు. ఉమ్మడిగా దళితులకు రావలసిన హక్కులను సాధించడం కోసం అందరిని కలుపుకోవాల్సిన బాధ్యత ఉన్న వివేక్ సోయి లేకుండా వ్యవహరిస్తున్నాడని అన్నారు.బీసీలకు ఇస్తున్న 42 శాతం రిజర్వేషన్లను మాదిగజాతి సంపూర్ణంగా స్వాగతిస్తుందని అన్నారు.ఎంఆర్పిఎస్ ఉద్యమం మొదటి నుండి బీసీలకు 50 శాతం వాటా రావాలని కోరుతుందని అన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల ఐక్యతను కోరుకుంటున్నామని అన్నారు.అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని స్వాగతించినట్లుగానే బీసీలకు ఇస్తున్న 42 శాతం రిజర్వేషన్లను సమాజంలోని అన్ని వర్గాలు స్వాగతించాలని పిలుపునిచ్చారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నామని అన్నారు.గవాయ్ దళితుడు కావడం వలనే కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక పోతున్నాయని అందులో భాగంగానే చెప్పులతో దాడికి తెగబడే పరిస్థితికి వచ్చారని ఆస్థానంలో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు.ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ,రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ,జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివ కుమార్ మాదిగ,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ,సీనియర్ నాయకులు ఏడవెల్లి అజయ్ మాదిగ,ప్రధాన కార్యదర్శి దావు ఆదిత్య మాదిగ,మంద అనీల్ మాదిగ,మహేంద్ర మాదిగ, మామిడి ప్రశాంత్ మాదిగ,రవి కుమార్ మాదిగ,అజయ్ కుమార్ మాదిగ,కొమ్ము తిరుపతి మాదిగ, గణేష్,పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

## • డిఎస్పి కృష్ణ కిషోర్

## • డిఎస్పి కృష్ణ కిషోర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం), అక్టోబర్7:** తొర్రూరు డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను పటిష్టం చేయడానికి మా పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందనీ ప్రజలు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ టి. కృష్ణ కిషోర్ పిలుపునిచ్చారు.తొర్రూరు డీఎస్పీ టి.కృష్ణ కిషోర్ ని తొలి అక్షరం దినపత్రిక రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి పస్తం సాంబ మంగళవారం తొర్రూరులోని డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ...తొర్రూరులో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా డీఎస్పీ కృష్ణ కిషోర్ తెలిపారు.తొర్రూరు ప్రాంత అభివృద్ధికి,సమస్యల పరిష్కారానికి పత్రికలు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. **ప్రజలకు అందుబాటులో:** ప్రజలు తమ సమస్యలను నేరుగా మా దృష్టికి తీసుకురావచ్చు.ప్రజలకు అందుబాటులో ఉండి వారి



సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాను. **క్రైమ్ నియంత్రణ:** ముఖ్యంగా సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, దొంగతనాలు వంటి వాటిని నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. **సామాజిక బాధ్యత:** పోలీసు అంటే కేవలం నేరాలను అదుపు చేయడం మాత్రమే కాదు, సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి, యువతకు సరైన మార్గదర్శనం చేయడానికి కూడా మేము కృషి చేస్తాం. **సమన్వయం అవసరం:** ప్రజా ప్రతినిధులు, పత్రికా మిత్రులు, ప్రజలందరూ పోలీసులతో సమన్వయంతో పనిచేస్తేనే, మన ప్రాంతం మరింత సురక్షితంగా ఉంటుంది.

# కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

### - వన్డే, టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్లు ప్రకటన




ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య త్వరలో వన్డే, టీ20 సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ 19న ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా వైట్ బాల్ సిరీస్‌ల కోసం తమ ఆటగాళ్లను ప్రకటించింది. 2 ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్‌ను నియమించారు. క్రికెట్ ఆస్ట్రేలియా త్వరలో జరగనున్న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్ కోసం తన జట్లను అక్టోబర్ 7న ప్రకటించింది. వన్డేల కోసం 15 మంది సభ్యుల జట్టును ఎంపిక చేయగా, తొలి రెండు టీ20లలో 14 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆసీస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ విశ్రాంతి తీసుకున్నాడు, దాంతో మిచెల్ మార్ష్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోనున్నాడు. ఆస్ట్రేలియా వన్డే వరల్డ్ కప్, భవిష్యత్ టోర్నమెంట్‌లకు జట్టును తయారుచేస్తుంది. దాంతో యువ ఆటగాళ్లు మాట్ రెన్షా, మిచెల్ ఓవెన్ వన్డేలలో అరంగేట్రం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎడమచేతి వాటం బ్యాటర్ మాట్ రెన్షా ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఆడుతూ నిలకడగా రాణించాడు. దాంతో చివరికి ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు న్డేలో అరంగేట్రం చేయవచ్చు. జూలైలో శ్రీలంక ఏతో జరిగిన మ్యాచ్‌లలో ఇటీవలి స్కోర్లు 80, 106, 62 అతడికి జాతీయ జట్టు నుంచి పిలుపు వచ్చేలా చేశాయి. స్టీవ్ స్మిత్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్ వంటి సీనియర్ ఆటగాళ్లు ఈ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో 2027 న్డే ప్రపంచ కప్‌నకు ముందు ఆస్ట్రేలియా దీర్ఘకాలిక ప్లాన్ పై ఫోకస్ చేసింది. దాంతో రెన్షా మిడిల్ ఆర్డర్‌లో ఉండటం చాలా కీలకమని ఆసీస్ మేనేజ్‌మెంట్ భావించింది. టీమిండియాతో తలపడే ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ కేప్టెన్ గా వ్యవహరించనున్నాడు. గాయాల కారణంగా గ్లెన్ మాక్స్‌వెల్, ప్యాట్ కమిన్స్ చోటు దక్కించుకోలేకపోయారు. వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు కమ్మిన్స్. ఇప్పడిప్పుడే కోలుకుంటోన్నాడు. అతనికి మరింత విశ్రాంతి ఇవ్వాల్సి ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా భావించింది. అతన్ని జట్టులోకి తీసుకోలేదు. కమ్మిన్స్ స్థానంలో మిచెల్ మార్ష్ కు కేప్టెన్సీ పగ్గాలు అప్పగించింది.గ్లెన్ మాక్స్‌వెల్ కూడా గాయం నుంచి కోలుకోలేదు. రిస్ట్ ఫ్రాక్చర్ కు అతను ట్రీట్మెంట్ తీసుకుంటోన్నాడు. దీంతో భారత్ తో జరగబోయే వన్డే, టీ20 జట్ల నుండి అతన్ని తప్పించారు. బిగ్ బాష్ లీగ్ నాటికి మ్యాక్స్ వెల్ కోలుకునే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పై వేటు పడింది. పేలవ ఫామ్ కారణంగా జట్టులో చోటు కోల్పోయాడు.ఇండియాతో వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్లు ఆస్ట్రేలియా వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానోలీ, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ రెన్షా, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా. టీ20లు (మొదటి 2 మ్యాచ్‌లు): మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమన్, జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా. ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టు భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్. భారత టీ20%×% జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, శివం దూబే, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు సామ్సన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, రింకు సింగ్,హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

# చాపెల్ చేసిన తప్పు గంభీర్ కూడా చేస్తున్నాడా



గౌతమ్ గంభీర్, హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు.. వరుస పరాజయాలు ఎదుర్కొంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతుల్లో టెస్టు సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా, ఆస్ట్రేలియా టూర్‌లో టెస్టు సిరీస్ కోల్పోయింది. అయితే 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంతో గంభీర్ ఊరట దక్కింది. ఈ సక్సెస్ తర్వాత భారత జట్టులో చాలా మార్పులు వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్లు, టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. తప్పుకున్నారని అనేకంటే, తప్పించారని అనడమే సమంజసమేమో! తాజాగా ఆస్ట్రేలియా టూర్‌కి ముందు రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించింది భారత జట్టు. శుభ్‌మన్ గిల్‌కి వన్డే, టెస్టు కెప్టెన్సీలను అప్పగించింది. ఇది భారత క్రికెట్ ఫ్యాన్స్‌కి 20 ఏళ్ల క్రితం జరిగిన సంఘటనను గుర్తుకు తెస్తోంది. 2007లో భారత జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న గ్రెగ్ ఛాపెల్, సౌరవ్ గంగూలీని కెప్టెన్సీ నుంచి తప్పించి, రాహుల్ ద్రావిడ్‌కి కెప్టెన్సీ అప్పగించాడు.ఈ మార్పు, టీమిండియాపై తీవ్రంగా ప్రభావం చూపించింది. ఆరంభంలో వరుస విజయాలు అందుకున్న రాహుల్ అండ్ టీమ్, 2007 వన్డే వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ చేతుల్లో చిత్తుగా ఓడి, గ్రూప్ స్టేజ్ నుంచే నిష్క్రమించింది. 2003 వన్డే వరల్డ్ కప్‌లో గంగూలీ కెప్టెన్సీలో ఫైనల్ చేరిన భారత జట్టు నుంచి ఇలాంటి పర్ఫామెన్స్ ఎవ్వరూ ఊహించలేదు. 2003 నుంచి 20 ఏళ్ల తర్వాత 2023లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డే వరల్డ్ కప్ ఫైనల్ చేరింది భారత జట్టు. ఈసారి కూడా ఆస్ట్రేలియా చేతుల్లోనే ఫైనల్ ఓడింది. మళ్లీ 2027లో కొత్త కెప్టెన్ కెప్టెన్సీలో ఆడనుంది. ఇవన్నీ చూస్తుంటే 2007 వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టుకి ఎదురైన పరాభవం, 2027 రిపీట్ అవుతుందేమోనని భారత క్రికెట్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు .

# గిల్‌పై భారం పడుతోంది

**• మాజీ ప్లేయర్ మహ్మద్ కైఫ్**



భారత వన్డే కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి, శుభమాన్ గిల్ కు పగ్గాలు అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే టెస్టు కెప్టెన్ గా వ్యవహరిస్తున్న గిల్.. టీ20 జట్టు వైస్ కెప్టెన్ గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అయితే తక్కువ సమయంలో ఒకేసారి ఇన్ని బాధ్యతలు చేపట్టడం సరికాదని మాజీ ప్లేయర్ మహ్మద్ కైఫ్ వ్యాఖ్యానించాడు. నిజానికి వన్డే పగ్గాలు చేపట్టడంపై గిల్ అయిష్టంగా ఉన్నప్పటికీ, ఫోర్స్ చేసి అతనికి కెప్టెన్సీ ఇచ్చారని తాజాగా తను బాంబ్ పేల్చాడు. దీనిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఈ వ్యవహారశైలిపై కామెంట్లు, పోస్టులతో నెటిజన్లు విరుచుకు పడుతున్నారు. చాలా తక్కువ సమయంలో గిల్ లాంటి ప్రతిభావంతుడిపై అనేక బాధ్యతలు మోపుతున్నారని సెలెక్టర్లు, టీమ్ మేనేజ్మెంట్ ను కైఫ్ విమర్శించాడు. టెస్టు కెప్టెన్ వరకు ఫర్వాలేదని, తాజాగా ఆసియాకప్ లో టీ20 వైస్ కెప్టెన్ గా నూ గిల్ ను ఎంపిక చేశారని, కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ వైదొలిగితే, తనే పగ్గాలు చేపడతాడని, అలాంటి సమయంలో ఇంత హడావిడిగా గిల్ ను కెప్టెన్సీకి ఎందుకు ఎంపిక చేశారని ప్రశ్నించాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు వేచి చూసి, అనుభవం పంపాదించాక, అప్పుడు పగ్గాలు అప్పగిస్తే బాగుండేదని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా సెలెక్టర్లు కాస్త దుందుడుకు నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించాడు. నిజానికి ఐపీఎల్ ముగిసినప్పటి నుంచి భారత క్రికెట్లో రోహిత్ పేరు నానుతూనే ఉంది. ఆరంభంలో టెస్టు జట్టుకు వీడ్కోలు పలుకగా, గిల్ ను ఇంగ్లాండ్ టూర్ కు సారథిగా ఎంపిక చేశారు. అంతకుముందు 2024లో టీ20 ప్రపంచకప్ లో భారత్ విజయం సాధించింది. ఈ సందర్భంగా రోహిత్.. పొట్టి ఫార్మాట్ కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తాజాగా ఆసీస్ పర్యటన నేపథ్యంలో వన్డే కెప్టెన్సీ నుంచి రోహిత్ ను తప్పించి, గిల్ కు పగ్గాలు అప్పగించారు. ఈనెల 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ కు తను కేవలం బ్యాటర్ గా మాత్రమే జట్టులో ఆడనున్నాడు. 38వ పడిలో ఉండటంతో త్వరలోనే తన కెరీర్ ముగిసినట్లేనని తాజాగా చర్చ జరుగుతోంది. ఇక ఈ టూర్ లో ఆసీస్ తో ఇండియా మూడు వన్డేలు, 5 టీ20లు ఆడనుంది. ఈ సిరీస్ తర్వాత సీనియర్లు రోహిత్, విరాట్ కోహ్లీ భవితవ్యంపై ఒక స్పష్టత రానుంది.

# రిషభ్ పంత్ రీఎంట్రీ!



టీమ్‌ఇండియా బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ అభిమానులకు గుడ్ న్యూస్. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి, కొంతకాలం జట్టుకు దూరమైన పంత్ రీఎంట్రీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న రిషభ్, త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో తన సొంత జట్టు ఢిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే జట్టులోకి రావడమే కాకుండా రంజీ ట్రోఫీలో పంత్ ఢిల్లీ కెప్టెన్‌గానూ వ్యవహరిస్తాడని తెలుస్తోంది. నవంబర్ లో దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో పంత్ టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇటీవల జరిగిన అండర్సన్ - తెందూల్కర్ ట్రోఫీ సమయంలో పాదానికి తీవ్ర గాయం కావడంతో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ గాయంతోనే ఓ మ్యాచ్‌లో క్రీజ్‌లోకి వచ్చి హాఫ్ సెంచరీ బాదాడు. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్య బృందం తెలిపింది. దీంతో అతడు ఆసియా కప్‌లో ఆడలేదు. అలాగే ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ పాల్గొనలేదు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్న పంత్ పూర్తిగా కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిహాబిటేషన్‌లో ఉన్న పంత్, ఈ వారం చివర్లో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ టెస్టు హాజరుకానున్నాడు. అయితే ఇప్పటికే ఫిట్‌గా ఉన్న పంత్, మొబిలిటీ వ్యాయామాలు, వెయిట్ ట్రైనింగ్ కసరత్తుల ద్వారా తన పాదాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను కూడా చేస్తున్నాడు. బీసీసీఐ నుంచి మెడికల్ క్లియరెన్స్ వస్తే పంత్ త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో ఢిల్లీ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌తో అక్టోబర్ 15 నుంచి జరిగే మ్యాచ్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే పంత్ ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడం కాస్త కష్టమేనని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అంచనా వేస్తోంది. పంత్ ఫిట్ నెస్ సాధించి ఢిల్లీ తరఫున బరిలోకి దిగితే ఆ జట్టుకు అతడే కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్ జీ) కి నేతృత్వంలో వహిస్తున్న ఆయుశ్ బదోని ఢిల్లీ రంజీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.టెస్టుల్లో భారత వైస్-కెప్టెన్ అయిన పంత్, గత ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టాడు. ఆ సిరీస్ ఏడు ఇన్నింగ్స్‌లో 68.42 సగటుతో 479 రన్స్ బాదాడు. అందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ శతకాలు కూడా సాధించాడు. అయితే మాంచెస్టర్ టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్ కుడి పాదాన్ని తాకడంతో పంత్ విలవిల్లాడాడు. అయినప్పటికీ, ధైర్యంగా తిరిగి బ్యాటింగ్‌కి వచ్చి జట్టుకు విలువైన రన్స్ చేశాడు. పంత్ మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇస్తే, భారత టెస్ట్ జట్టుకు అతని అనుభవం, దూకుడు చాలా ఉపయోగపడతాయి. అయితే బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ నుంచి ఇంకా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ అందకపోవడంతో అక్టోబర్ 19నుంచి ఆసీస్ తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కు పంత్ దూరంగా ఉన్నాడు. కాగా, విండీస్‌తో తాజాగా జరుగుతున్న టెస్టు సిరీస్ కు పంత్ దూరమవ్వడంతో అతడి స్థానంలో ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్ గా ధ్రువ్ జురెల్ ను జట్టులోకి తీసుకున్నారు. ఈ ప్లేయర్ లో అహ్మదాబాద్ లో జరిగిన టెస్టుల్లో సెంచరీ (125) తో అందరినీ ఆకట్టుకున్నాడు. వికెట్ కీపింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో ధ్రువ్ జురెల్ పై అందరూ ప్రశంసలు కురిపించారు. చాలా మంది అతన్ని స్పెషలిస్ట్ బ్యాటర్ గా ఆడించాలని కోరుతున్నారు.

# రోహిత్ శర్మకు అన్యాయమే..!

### - మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బీసీసీఐ, ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ఒక వివాదాస్పదమైన నిర్ణయం తీసుకుంది. రోహిత్ శర్మ నుంచి వన్డే కెప్టెన్సీని తప్పించి, యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్‌కు కొత్త వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. ఆస్ట్రేలియాతో జరగబోయే 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్, విరాట్ కోహ్లీ ఆడనున్నారు.. అయితే వారు ఈ సిరీస్‌లో గిల్ కెప్టెన్సీలో ఆడాల్సి ఉంటుంది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.భారత క్రికెట్ దిగ్గజం మహ్మద్ కైఫ్ ఈ విషయంపై బీసీసీఐ నిర్ణయాన్ని తప్పుబట్టారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే జట్టు కెప్టెన్సీని బలవంతంగా ఇచ్చారని, ఈ బాధ్యతను స్వీకరించమని అతనిపై ఒత్తిడి తీసుకొచ్చారని కైఫ్ అభిప్రాయపడ్డారు. ఇంత తక్కువ వయస్సులో గిల్‌కు ఈ భారీ బాధ్యత అప్పగించడం వల్ల, అతని వ్యక్తిగత ప్రదర్శనపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కైఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించడంపై టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చారు. రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతాడా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదని అగార్కర్ అన్నారు. పైగా, టీమిండియా వచ్చే రెండేళ్లలో తక్కువ వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది. ఈ నేపథ్యంలో వరల్డ్ కప్ సమయానికి ముందు జట్టుకు తగినన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉండదు. అందుకే, శుభ్‌మన్ గిల్ ఈ లోపు కెప్టెన్సీ నిర్ణయాలు తీసుకునేందుకు పూర్తిగా సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే అతనికి సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు అగార్కర్ తెలిపారు.రోహిత్ శర్మ నాయకత్వంలోనే భారత జట్టు 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్‌కు చేరుకుంది. దురదృష్టవశాత్తు ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. అయినప్పటికీ, రోహిత్ కెప్టెన్సీలో టీమిండియా 2024 టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆ వెంటనే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను కూడా కైవసం చేసుకుంది. ఇంతటి ఘనమైన రికార్డు ఉన్నప్పటికీ, తదుపరి ప్రపంచ కప్ టోర్నీకి ముందే రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశమైంది.




# మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా తొలి విజయం

**• న్యూజిలాండ్ పై సఫారీ జట్టు 6 వికెట్ల తేడాతో విక్టరీ**



మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా తన తొలి విజయాన్ని నమోదు చేసింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సఫారీ జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 231 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ సాధారణ లక్ష్యాన్ని సౌతాఫ్రికా 40.5 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ తజ్మిన్ బ్రిట్స్ (101బీ 89 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో అద్భుతంగా ఆడి జట్టుకు సులభ విజయాన్ని అందించింది. సునే లూస్ (83లిబీ 114 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) కూడా అద్వితీయంగా రాణించింది. న్యూజిలాండ్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. కాగా, మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ జట్టులో కెప్టెన్ సోఫీ డివైన్ (85బీ 98 బంతుల్లో 9 ఫోర్లు) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. బ్రూక్ (45బీ 37 బంతుల్లో 6 ఫోర్లు), జార్జియా ప్లిమ్మర్ (31), అమేలియా కెర్ (23) కొంతమేర పరుగులు సాధించారు. సుజీ బైట్స్ (0), మ్యాడ్ గ్రీన్ (4), ఇసాబెల్లా (10) నిరాశపరిచారు. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 4 వికెట్లతో సత్తా చాటగా, మారిజేన్ కాప్, అయబొంగా ఖాకా, నాడిన్ డి క్లెర్క్, క్లోయ్ ట్రయాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# ఇక ఆషికా రంగనాథ్ ను ఆపడం కష్టమే!



వెండితెరపై వెలుగు రేఖలా తళుక్కున మెరిసే కథానాయికలు కొందరైతే, వెన్నెల ధారలా తెరపై నుంచి జారిపోయి ప్రేక్షకుల గుండె గదుల్లోకి చేరిపోయే కథానాయికలు మరికొందరు. అందం .. ఆకర్షణతో పాటు నాజూకుతనంతో ఆకట్టుకునే అలాంటి కథానాయికల జాబితాలో ఆషికా రంగనాథ్ ఒకరుగా కనిపిస్తారు. ఆషికా అంటే ఆకాశం నుంచి జారిపోయిన అందాల చందమామ అనే విషయం ఆడియన్స్ కి తొలి సినిమాతోనే అర్థమైపోయింది. 'అమిగోస్' సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన ఈ తమలపాకు లాంటి అమ్మాయి, ఆ తరువాత 'నా సామిరంగ' సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకి ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. దాంతో ఆ సినిమాకి వెళ్లిన వాళ్లంతా థియేటర్లలో తమ మనసులు పారేసుకునే బయటికి వచ్చారు. ఇక ఈ సుందరి ఇక్కడ వరుసబెట్టి సినిమాలు చేయడం ఖాయమని అనుకున్నారు .. కానీ అలా జరగలేదు. ఆషికా ఆచితూచి కథలను ఎంచుకోవడమే ఇందుకు కారణమని అనుకోవాలి. ప్రస్తుతం ఆమె తెలుగులో 'విశ్వంభర' .. తమిళంలో 'సర్దార్ 2' .. కన్నడలో 'గత వైభవ' సినిమాలతో బిజీగా ఉంది. ఈ కన్నడ సినిమా వచ్చేనెల 14వ తేదీన థియేటర్లకు రానుంది. ఇక 'సర్దార్ 2'.. 'విశ్వంభర' కూడా భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్టులే. ఈ సినిమాలు హిట్ కొడితే ఇక ఆషికను ఆపడం కష్టమేననే టాక్ బలంగా వినిపిస్తోంది. సీనియర్ స్టార్ హీరోల సరసన ఆమె బిజీగా కావడం ఖాయమేనని అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఓటీటీకి 'కొత్త లోక'!

ఈ మధ్య కాలంలో మలయాళంలో వచ్చిన ఒక సినిమాను గురించి ఆడియన్స్ ఎక్కువగా మాట్లాడుకున్నారు. సోషల్ మీడియాలో చర్చించుకున్నారు. మలయాళంలో ఇంతవరకూ వచ్చిన లేడీ ఓరియెంటెడ్ సినిమాలను వసూళ్ల పరంగా ఈ సినిమా బీట్ చేసింది. కేవలం 30 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, 300 కోట్ల వసూళ్లను రాబట్టడం అందరినీ ఆశ్చర్య పరిచింది. ఇన్నేసి విన్యాసాలు చేసిన ఆ సినిమా పేరే 'లోక 1:చంద్ర'. తెలుగులో 'కొత్త లోక 1: చంద్ర'గా సెట్ చేశారు. కల్యాణి ప్రియదర్శన్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించాడు. దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమాలో, నెస్లెన్ .. శాండీ మాస్టర్ .. అరుణ్ కురియన్ .. చందూ ముఖ్యమైన పాత్రలను పోషించారు. ఆగస్టు 28వ తేదీన విడుదలైన ఈ సినిమా, సంచలన విజయాన్ని నమోదు చేసింది. అలాంటి ఈ సినిమా, ఈ నెల 20వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. కథలోకి వెళితే .. చంద్ర అనే యువతి బెంగుళూర్ లోని ఒక ఇంట్లో అద్దెకి ఉంటూ ఒక హోటల్లో జాబ్ చేస్తూ ఉంటుంది. ఆ ఇంటికి ఎదురుగుండా ఉన్న ఇంట్లో 'సన్నీ' ఉంటాడు. అతనికి చంద్ర ధోరణి ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. అప్పటి నుంచి ఆమెను రహస్యంగా గమనించడం మొదలుపెడతాడు. ఆమె దగ్గర సూపర్ పవర్స్ ఉన్నాయనే విషయం అతనికి తెలుస్తుంది. అప్పుడు అతను ఏం చేస్తాడు? ఆ తరువాత జరిగేదేమిటి? అనేది కథ.



# 'మిత్రమండలి' ట్రైలర్.. కావాల్సినంత ఫన్ పక్కా!



టాలీవుడ్ నటుడు ప్రియదర్శి లీడ్ రోల్ లో ఇప్పుడు లేటెస్ట్ మూవీ మిత్రమండలి చేస్తున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ నిహారిక ఎన్ ఎం హీరోయిన్ గా నటిస్తున్న ఆ సినిమాలో మ్యాడ్ ఫేమ్ నటీనటులు విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విజయేందర్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను బీవీ వర్క్స్, సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. దీపావళి కానుకగా అక్టోబర్ 16న సినిమాను రిలీజ్ చేయనున్నారు. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన మేకర్స్.. వరుస అప్డేట్స్ ను రిలీజ్ చేస్తూ ఆసక్తిని పెంచుతున్నారు. ఇప్పటివరకు సినిమా నుంచి విడుదల చేసిన అప్డేట్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఆడియన్స్ లో అంచనాలు పెంచాయి. ఫన్, మిస్టరీ జానర్ లో మూవీని రూపొందించినట్లు క్లియర్ గా చెప్పేశాయి. అయితే రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో మేకర్స్ మరింత స్పీడ్ పెంచారు. మిత్రమండలి ట్రైలర్ ను తాజాగా విడుదల చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ట్రైలర్.. ఆకట్టుకుంటోంది. సినీ ప్రియులను కడుపుబ్బా నవ్విస్తోంది. ప్రస్తుతం ట్రెండ్ కు అనుగుణంగా సరదా డైలాగులతో మెప్పిస్తోంది. ఒకే అమ్మాయి కోసం స్నేహితులంతా గొడవ పడడంతో ఇలాంటి మహిళా మండలి కోసమే మిత్రమండలి కనుమరుగవుతోందటూ చెప్పిన కొన్ని డైలాగ్స్ ఫుల్ ఫన్నీగా ఉన్నాయి. ముఖ్యంగా ట్రైలర్ లో రాగ్ మయూర్, ప్రసాద్, విష్ణుతో వెన్నెల కిషోర్ చేసిన కామెడీ మెయిన్ హైలెట్ గా నిలిచేలా ఉంది. సత్య, నిహారిక, వెన్నెల కిషోర్ తమ కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను నవ్విస్తున్నారు. హాస్య బ్రహ్మ బ్రహ్మానందం సన్నివేశం కూడా అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటోంది. సినిమా ప్రేక్షకులకు కావాల్సినంత ఫన్ ఇస్తుందని ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. కాగా మూవీ విషయానికొస్తే.. బన్నీ వాస్ సమర్పిస్తున్న మిత్రమండలి చిత్రాన్ని కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బన్నీ వాస్ ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మరి ఆయన ప్రొడక్షన్ బ్యానర్ పై తొలి మూవీగా వస్తున్న మిత్రమండలి ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# కింగ్ సెంచరీలో కీర్తి సురేష్!



కింగ్ నాగార్జున 100వ చిత్రం రా. కార్తిక్ దర్శకత్వంలో ప్రారంభమైన సంగతి తెలిసిందే. యాక్షన్ ప్రధానంగా సాగే చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. నాగార్జున వందవ సినిమా కావడంతో బయట నిర్మాణ సంస్థలు వేటికి అవకాశం ఇవ్వకుండా తానే స్వయంగా నిర్మించాలని నాగార్జున ముందే డిసైడ్ అయ్యారు. అనుకున్నట్లే ప్రాజెక్ట్ గ్రాండ్ గా ప్రారంభమైంది. అయితే ఇందులో హీరోయిన్ ఎవరు? అన్నది ఫైనల్ కాలేదు. సాధారణంగా లాంచింగ్ రోజునే హీరోయిన్ కూడా ఈవెంట్ లో పాల్గొని దేవుడి పటాల ముందు కొబ్బరి కాయ కొడతారు. %కానీ నాయిక ఎంపిక ఫైనల్ కాకపోవడంతో కార్యక్రమంలో గ్లామర్ కనిపించలేదు. మరి హీరోయిన్ ఛాన్స్ ఎవరికి ఇస్తున్నారు? అంటే మలయాళ బ్యూటీ కీర్తి సురేష్ పేరు తెరపైకి వచ్చింది. మేకర్స్ ఆమెతో సంప్రదింపులు జరుపుతున్నారుట. హీరోయిన్ ఎంపిక విషయంలో నాగ్ ఇన్వాల్వ్ అయినట్లు చెబుతున్నారు. ఆయన ఆదేశాలతో పాటు పాత్రకు కూడా పర్ఫెక్ట్ గా సూటువుతుందని కార్తీక్ భావించడంతో కీర్తికి టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. నాగ్ సరసన పర్ఫెక్ట్ జోడీ అవుతుంది. అమ్మడు వయసు ఇప్పటికే 33 సంవత్సరాలు. మన్మధుడు2 అనంతరం మరోసారి: సీనియర్ హీరోలతో పని చేసిన అనుభవం ఉంది. %-%భోళాశంకర్%-% లో చిరంజీవికి సోదరి పాత్రలో నటించింది. రవితేజ , నాని, మహేష్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్లకు హీరోయిన్ గా నటించింది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు చేసింది. ఈ నేపథ్యంలో నాగ్ సరసన అన్ని రకాలుగా పక్కాగా సూటవుతుంది. నాగార్జునతో తెరను పంచుకోవడం కొత్త కాదు. గతంలో నాగార్జున హీరోగా నటించిన %-%మన్మధుడు 2%-% లో గెస్ట్ అప్పిరియన్స్ ఇచ్చింది. అప్పుడు ఆ ఛాన్స్ కూడా తీసుకుంది నాగార్జునే. ఇప్పుడదే భామను తనకు జోడీగా ఎంపిక వైపు వెళ్లడం విశేషం. కీర్తి ఎంట్రీకి సంబంధించి త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. సీనియర్లకు కీర్తి మంచి ఛాయిస్: ప్రస్తుతం కీర్తి సురేష్ నటిగా బిజీగా ఉంది. పలు తెలుగు, హిందీ ప్రాజెక్ట్ లు చేస్తోంది. తమిళ్ లో %-%రివాల్వర్ రీటా%-% అనే లేడీ ఓరియేంటెడ్ చిత్రంలో కూడా నటిస్తోంది. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ చేస్తోంది. ఇందులో ఓ బోల్డ్ పాత్రలో కనిపించనుంది. పెళ్లికి ముందుకంటే పెళ్లైన తర్వాత అవకాశాలు పెరిగాయి అన్న విషయాన్ని ఈ అమ్మడు కూడా ప్రూవ్ చేస్తోంది.

# ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో మహేశ్ బాబు కొత్త మల్టీప్లెక్స్.. 2026 సంక్రాంతికి ప్రారంభం!






సూపర్‌స్టార్ మహేశ్ బాబు, ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్‌తో కలిసి అందిస్తున్న ఏఎంబీ సినిమాస్ బ్రాండ్ ఇప్పుడు హైదరాబాద్ సినిమా అభిమానులకు మరింత చేరువకానుంది. గచ్చిబౌలిలో విజయవంతమైన తమ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, తెలుగు సినిమాలకు గుండెకాయ లాంటి ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో భారీ మల్టీప్లెక్స్‌ను నిర్మిస్తున్నారు. ఏఎంబీ సినిమాస్-ఫేజ్ 2గా వస్తున్న ఈ థియేటర్ నిర్మాణ పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి.విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఈ మల్టీప్లెక్స్‌ను 2026 సంక్రాంతి పండుగ కానుకగా ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం మహేశ్ బాబు టీమ్, ఏషియన్ సినిమాస్ బృందం పనులను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. మొత్తం 7 స్క్రీన్లతో రూపుదిద్దుకుంటున్న ఈ థియేటర్‌లో ప్రతి ఒక్కటీ అత్యుత్తమ వీక్షణ అనుభూతిని అందించేలా తీర్చిదిద్దుతున్నారు. అత్యాధునిక ప్రొజెక్షన్ టెక్నాలజీ, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సౌకర్యవంతమైన ప్రీమియం సీటింగ్‌తో గచ్చిబౌలి ఏఎంబీని మించిన స్థాయిలో దీనిని నిర్మిస్తున్నట్లు సమాచారం.ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవంపై టాలీవుడ్‌లో ఓ ఆసక్తికరమైన ప్రచారం జరుగుతోంది. 2026 సంక్రాంతికి విడుదల కానున్న మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లోని "మన శంకర వరప్రసాద్ గారు" సినిమాతోనే ఈ థియేటర్‌లో మొదటి షో పడే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లాంటి కీలకమైన ప్రాంతంలో ఇంతటి ప్రతిష్ఠాత్మక మల్టీప్లెక్స్ రావడం పట్ల సినీ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. పండుగ సీజన్‌లో ఒక్క సినిమా ద్వారానే దాదాపు 30-40 షోలతో కోటి రూపాయలకు పైగా వసూళ్లు సాధించే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త మల్టీప్లెక్స్ రాకతో ఆ ప్రాంతంలోని ఇతర థియేటర్లకు గట్టి పోటీ తప్పదని స్పష్టమవుతోంది.